www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :17 | పేజీలు : 04 వెల రూ. 2/- | మంగళవారం 17-03-2026
PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 17 | PAGES : 04 PRICE : 2 | TUESDAY, 17 MARCH 2026
Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం



విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి



మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు

ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది

ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్

## నోటిఫికేషన్‌కు ముందు మమతా బెనర్జీ కీలక నిర్ణయం.. పెండింగ్ డీఏ విడుదల



ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయం

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

- బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు
- కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారు
- రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు
- రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శలు
- ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు



హైదరాబాద్: కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజలందరూ ఇబ్బందుల్లోనే ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన

## గ్రామాల్లో బెల్టు మద్యం విక్రయం...

# ఎక్సైజ్ శాఖ ఎక్కడ?




## 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'.. ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

దృమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు

ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించింది

2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో..

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవం



## నెతన్యాహును వెంటాడి చంపుతాం



ఇంటర్నెట్ డెస్క్: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది.

## భారత్‌కు భారీ ఊరట.. క్షేమంగా ముంద్రా పోర్టుకు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, భారత్‌కు ఇంధన సరఫరా విషయంలో భారీ ఊరట లభించింది. ఖతార్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ)తో బయలుదేరిన 'శివాలిక్' అనే భారత నౌక, అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని దాటి సోమవారం సాయంత్రం 5 గంటలకు గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. ఈ నౌకలో సుమారు 45,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్



అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!



పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలు

# ఏపీలో నేటి నుండి "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

రైతులకు అవగాహనా కార్యక్రమం రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం రైతులకు అవగాహన కల్పించడం కోసం మార్చి 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు అగ్రి టెక్, డీప్ టెక్ ద్వారా సాగు విధానాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు.

రైతులకు అవగాహనా కార్యక్రమం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. రైతు సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఏపీలోని రైతులు ఎన్నో నేపథ్యంలో ముందస్తు అంచనా ప్రకారం ప్రాంతాలవారీగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ అవగాహన కార్యక్రమంలో సూచనలు పొందనున్నారు.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ.. రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా - అమిత్ షా ఆగ్రహం



రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం

పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా

అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు ఎంపీగా ఉండే అర్హత లేదు - కాకాణి గోవర్ధన్ రెడ్డి



- పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారు
- డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.
- సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదు

## భారీ ఎన్‌కౌంటర్.. పాక్ ఉగ్రవాది హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం మరోసారి తన శౌర్యాన్ని చూపింది. బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఒక పాక్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ఆపరేషన్‌లో భారత ఆర్మీ, జమ్ముకశ్మీర్ పోలీసులు కలిసి ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేశారు.

అసలేం జరిగిందంటే?

ఉరి సెక్టార్‌లోని బుచ్చార్ ప్రాంతం గుండా ఉగ్రవాదులు సరిహద్దు దాటేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన సైన్యం, మార్చి 14-15 మధ్య రాత్రి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. ఈ క్రమంలో పొదల్లో నక్కిన ఉగ్రవాదుల కదలికలను గమనించిన జవాన్లు వారిని హెచ్చరించారు. భద్రతా దళాలపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపగా, ఎదురుకాల్పుల్లో ఒక పాక్ ఉగ్రవాది హతమయ్యాడు. ఘటనా స్థలం నుంచి ఏకే రైఫిల్, పిస్టల్, భారీగా మందుగుండు సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా నక్కి ఉన్నారేమోనన్న అనుమానంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

విధి నిర్వహణలో జేసీవో వీరమరణం

మరోవైపు పూంచ్ జిల్లాలో చేపట్టిన 'ఆపరేషన్ షేర్ కలాన్'లో ఒక విషాదం చోటుచేసుకుంది. అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ సుబేదార్ సందీప్ కుమార్ ధాకా ప్రమాదవశాత్తు జారి పడిపోయారు. వెంటనే ఆయనను పూంచ్‌లోని మిలిటరీ ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన వీరమరణం పొందారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఈ ధీర జవానుకు వైట్ నైట్ కోర్ప్స్ ఘన నివాళులు అర్పించింది.

## నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా..
## తక్షణమే అమల్లోకి కోడ్.. మే 4న ఫలితాల వెల్లడి

ఢిల్లీ: దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల కు నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం.. అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో శాసనసభల పదవీకాలం మే, జూన్ నెలల్లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కూడా ఈసీ పూర్తిచేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషిలు షెడ్యూల్ ప్రకటించారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అందులో తమిళనాడులో 234, పశ్చిమబెంగాల్‌లో 294, కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

## నోటిఫికేషన్‌కు ముందు
## మమతా బెనర్జీ కీలక నిర్ణయం..
## పెండింగ్ డీఏ విడుదల

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి ఆదివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. అయితే, ఈ నోటిఫికేషన్ విడుదలవ్వడానికి కొన్ని గంటల ముందు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలైనట్లు మమతా బెనర్జీ వెల్లడించారు. దీనివల్ల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు ఈ డీఏ విడుదల వర్తిస్తుంది. ఈ నెల నుంచే ఉద్యోగులకు డీఏ అందుతుంది. మరోవైపు రాష్ట్రంలోని పురోహితులకు, మసీదుల్లోని మొయిజ్జిన్‌లకు అందిస్తున్న గౌరవ వేతనాన్ని కూడా పెంచారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.1,500కు అదనంగా మరో రూ.500 అందించనున్నట్లు తెలిపారు. ఇకపై వారికి రూ.2,000 గౌరవ వేతనం అందుతుంది. ఈ పెంపు ప్రస్తుతానికి వారు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మమత తెలిపారు. అయితే, ఈ నిర్ణయాల్ని మమత.. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి కొన్ని గంటల ముందు తీసుకోవడం విశేషం. వీటికి సంబంధించిన ఆదేశాలు జారీ అవ్వడం, ఆర్థిక శాఖ ఆమోదం తెలపడం, ఈ ప్రక్రియ మొదలవ్వడం జరిగిపోయింది. దీంతో ఈ నిర్ణయాలపై ఎన్నికల నోటిఫికేషన్ ఎఫెక్ట్ పడదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందనే సంగతి తెలిసిందే. ఈ కోడ్ అమలులో ఉండగా, ఇలా ప్రజలకు లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకోకూడదు. అందుకే మమత ముందుగా అప్రమత్తమై నిర్ణయం తీసుకుంది. ఇది వచ్చే నెలలో జరుగనున్న ఎన్నికల్లో తమ పార్టీకి మేలు చేస్తుందని మమత భావిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశలో ఎన్నికలు నిర్వహిస్తారు. మే 4న ఫలితాలు వెల్లడవుతాయి. నోటిఫికేషన్ వెలువడటంతో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

## కేసీఆర్‌ది అభివృద్ధి అయితే
## రేవంత్‌ది విధ్వంసం.. హరీశ్‌రావు ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌లోని అంజుమన్ గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ సలీంతో కలిసి ముస్లిం మహిళలకు రేషన్ కిట్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. మైనారిటీ నాయకులు సలీం ఇప్పటివరకు 10వేల తోఫా కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. కేసీఆర్ నిరుపేదల గురించి ఆలోచించి షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయలను అందజేసేవారని గుర్తుచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక షాదీ ముబారక్ అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో ఒక్క మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. ఇమామ్, మౌజమ్‌లకు వేతనం పెంచుతామన్నారని.. తులం బంగారం ఇస్తామని అన్నారని.. ఏ ఒక్కటీ ఇవ్వలేదని చెప్పారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కట్టలేదని కానీ లక్ష ఇళ్లు కూల్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి జూనియర్ యోగి అయిపోయాడని హరీశ్‌రావు విమర్శించారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. కేసీఆర్‌ది అభివృద్ధి అయితే రేవంత్ రెడ్డిది విధ్వంసం అన్నారు. కేసీఆర్ వచ్చాక మంచినీటి ఇబ్బందులు పోయాయని.. కానీ మళ్లీ మంచినీటి ఇబ్బందులు పోయాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ ఎందుకు మాయమైందని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న నాయకుడు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. మీ అందరి దయ వల్ల అల్లా దయవల్ల మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. మళ్లీ మంచి రోజులు రావాలని అన్నారు. రంజాన్ నెల పవిత్ర మాసమని.. ఏదైనా కోరుకుంటే జరుగుతుందని వ్యాఖ్యానించారు. నేడు ప్రపంచమంతా యుద్ధ వాతావరణం ఉందని తెలిపారు. సిలిండర్ దొరకడం లేదు.. నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజలందరి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థించాలని సూచించారు. మళ్లీ అందరికీ మంచి రోజులు రావాలని కోరుకుందామని పేర్కొన్నారు.

## 'కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలి'..
## ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ లేఖ

ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్‌గాంధీ తన లేఖలో కొనియాడారు. ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. బహుజనుల ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు. ఆయన కృషివల్లే ఎందరో అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాలను న్యాయం, సమానత్వం సాధించే మార్గంగా చూడటం ప్రారంభించారని లేఖలో రాశారు. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం సమానత్వం, గౌరవం, భాగస్వామ్యం కల్పించిందని, ఆ హామీలను సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అందించేందుకు కాన్షీరామ్ తన జీవితాన్ని అంకితం చేశారని రాహుల్ కీర్తించారు. ఇటీవల లక్నోలో జరిగిన 'సామాజిక్ పరివర్తన్ దివస్' కార్యక్రమంలోనూ ఈ డిమాండ్‌కు బలమైన మద్దతు లభించిందని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. 2027లో యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ ఈ అంశాన్ని లేవనెత్తడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించడం ఆయన దేశానికి చేసిన సేవలకు దక్కే నిజమైన గౌరవమని రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖలో అభిప్రాయపడ్డారు. ఆయనను సాధికారతకు చిహ్నంగా భావించే కోట్లాది మంది ఆకాంక్షలను నెరవేర్చినట్టు అవుతుందని రాహుల్ తన లేఖను ముగించారు. అయితే, రాహుల్ డిమాండ్‌పై బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి దళిత ఐకాన్‌ల గుర్తింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ గత చరిత్రను ఆమె నిలదీశారు.

## నెతన్యాహును వెంటాడి చంపుతాం

మొదటి పేజీ తరువాయి

నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చ్ 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు ఎంపీ... టీడీపీపై షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

అతడిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు చేయడం దారుణం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా? డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా, ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారు?" అని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా? అని షర్మిల నిలదీశారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు. డ్రగ్స్‌పై నిజంగానే కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలనుకుంటే, ముందుగా తమ సొంత పార్టీ ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ విసిరారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు
## సీరియస్... నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

అమరావతి: మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలను చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు. వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన పుట్టా మహేశ్‌కు
## ఎంపీగా ఉండే అర్హత లేదు- కాకాణి గోవర్ధన్ రెడ్డి

అమరావతి: డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. పుట్టా మహేశ్‌ను రక్షించడానికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే రంగంలోకి దిగారని, డ్రగ్స్ మాఫియాను ఆయనే పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుడికి ఒక రూల్, ప్రజాప్రతినిధికి మరో రూల్ ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన వీకెండ్ పార్టీలో డ్రగ్స్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో పుట్టా మహేశ్ డ్రగ్స్ తీసుకున్నట్లు ఈగిల్ ఫోర్స్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఈ నేపథ్యంలో కాకాణి మాట్లాడుతూ, "చంద్రబాబు బ్రాండ్ అంటేనే డ్రగ్స్ బ్రాండ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనతో వైసీపీ నేతలు టీడీపీని 'డ్రగ్స్ పార్టీ'గా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ డ్రగ్స్ కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఇదే ఫామ్‌హౌస్‌లో కాల్పులు జరిపిన వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పుట్టా మహేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## పార్లమెంట్ మెట్లపై టీ, పకోడీ..
## రాహుల్ గాంధీకి ఆ మాత్రం తెలియదా
## - అమిత్ షా ఆగ్రహం

ఢిల్లీ: ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు . ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ గత పాలనపై విమర్శలు గుప్పించారు. 'గత పదిహేనేళ్ల పాలనలో కాంగ్రెస్ అస్సాం వైద్యారోగ్య బడ్జెట్ నుంచి రూ.150 కోట్లు కాజేసింది. ఆ పార్టీ కేవలం తమ కుటుంబాల పాలన కోసమే పని చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది' అని అమిత్ షా విమర్శించారు. అస్సాం రాష్ట్రంలోని వైద్య సదుపాయాలను గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల స్థాయికి తీసుకురావడానికి సీఎం హిమంత బిశ్వశర్మ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు (దీజీ౦ జం జశీఅస్త్రతీవం౦ సవమ్ఞ్వ). రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా, త్వరలో అస్సాం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో హోం మంత్రి అమిత్ షా తరచుగా పర్యటనలు చేస్తున్నారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
## - కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

## ఏపీలో నేటి నుండి
## "రైతన్న మీ కోసం".. చంద్రబాబు ఆదేశం!

మొదటి పేజీ తరువాయి

రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాలు

ప్రతి జిల్లాలోను రైతు సేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, సహకార నీటి సంఘాల సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపడతారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంగా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రైతాంగ సంక్షేమానికి ఏపీ సర్కార్ పెద్దపీట

రైతాంగం సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పంటకాలువల్లో పూడిక తొలగింపు పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాలువలను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. దీంతో సాగునీటి సరఫరా మెరుగుపడిందని అన్నారు.

## తెలంగాణ రైతులకు శుభవార్త

హైదరాబాద్: తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఈ నెల 22వ తేదీన రైతు భరోసా మొదటి విడత నిధుల విడుదల చేయనుంది. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిధులు విడుదల చేయనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నిధుల్ని మొత్తం మూడు విడతల్లో విడుదల చేయనున్నారు . తొలి విడతగా రూ. 3, 590 కోట్ల నిధులు విడుదల చేయనుండగా, రెండో విడతగా రూ. 2, 650 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. ఈ నెల 22వ తేదీన తొలి విడత, ఆపై 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. మొత్తం మూడు విడతల్లో రూ. 9 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారు.

డైలమాకు తెర..!

గత యాసంగిలో రైతు భరోసా పెట్టుబడి సాయం ముందుగానే రైతుల ఖాతాల్లో ఎకరానికి 6 వేల చొప్పున జమ చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుత యాసంగిలో రైతు భరోసా ఇంకా రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తమైంది. చెందుతున్నారు. ఈ యాసంగి రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేస్తుందో చేయదో అన్న ఆందోళనలో ఉన్న సమయంలో ప్రభుత్వం శుభవార్త చెప్పడంతో రైతుల డైలమాకు తెరపడింది. ప్రస్తుత యాసంగి సీజన్ జిల్లా వ్యాప్తంగా 5,16,327 ఎకరాల్లో వరితో పాటు వివిధ పంటలు సాగయ్యాయి. వరి సుమారు 5 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. పెట్టుబడుల సమయంలో రైతుభరోసా అందక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది. పొలాలు దున్నకం, విత్తనాలు, ఎరువుల కొనుగోలు, వరి నాట్ల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకుని యాసంగి సాగును పూర్తి చేశారు. రైతు భరోసా వస్తుందనే ఆశతో అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. తాజాగా రైతు భరోసా నిధులపై ప్రభుత్వ ప్రకటనతో రైతులకు ఊరట లభించింది.

## గ్యాస్ వినియోగదారులకు బిగ్ షాక్..
## కేంద్రం కొత్త ఆదేశాలు


న్యూఢిల్లీ: ఎల్‌పీజీ,పీఎన్‌జీ గ్యాస్ వినియోగదారులకు కేంద్రం బిగ్ షాక్ ఇచ్చింది. వినియోగదారుల వద్ద ఒక గ్యాస్ కనెక్షన్ మాత్రమే ఉండాలని సూచించింది. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే తిరిగి ఇచ్చేయాలని తెలిపింది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల్లో గ్యాస్, చమురు,ఎరువుల రంగాలను తీవ్ర సంక్షోభానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో పలు దేశాలు సంక్షోభాన్ని తగ్గించేలా ఆయా రంగాల్లో కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయి. తాజాగా భారత్ సైతం ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్‌ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ వినియోగదారులు ఏదైనా ఒక గ్యాస్ కనెక్షన్ వినియోగించుకోవాలి. రెండో గ్యాస్ కనెక్షన్ ఉంటే వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం ఇవ్వాలని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఎల్‌పీజీ నియమాలలో మార్పులు చేసింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. పిప్డ్ నేచురల్ గ్యాస్ పాటు లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఎల్‌పీజీ కనెక్షన్‌ను తిరిగి సంబంధిత ఏజెన్సీలకు ఇచ్చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం ఇంధన వినియోగంలో పారదర్శకతను పెంచడమే కాకుండా, సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా తీసుకున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక గృహాలు పీఎన్‌జీ కనెక్షన్‌తో పాటు ఎల్‌పీజీ కనెక్షన్‌ను కూడా కలిగి ఉన్నాయి. ఇది వినియోగదారులకు సౌకర్యంగా ఉన్నప్పటికీ, సబ్సిడీ లబ్ధి విషయంలో గందరగోళం, దుర్వినియోగం జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఒక గృహానికి ఒకే ఇంధన కనెక్షన్ అనే విధానాన్ని కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ ఉన్న గృహాలు వెంటనే ఎల్‌పీజీ కనెక్షన్‌ను సమర్పించాలి. ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా సంబంధిత గ్యాస్ కంపెనీలకు సమాచారం ఇవ్వాలి. ఇకపై సబ్సిడీ లబ్ధి ఒకే కనెక్షన్‌కు మాత్రమే వర్తిస్తుంది.

- స్ఫూర్తి పత్రిక ప్రతినిధి సంప్రదించగా స్టేషన్‌కు వచ్చి మాట్లాడాలని ఎక్సైజ్ సీఐ
- షాపులు మూసినా మద్యం అందుబాటులో?
- ఒక్కో సీసాపై 20 నుంచి 50 వరకు అధిక ధర వసూలు చేస్తున్నారన్న ప్రచారం
- బంకుల్లో మద్యం సీసాలు... నియంత్రణలో వైఫల్యమా?

## గ్రామాల్లో బెల్టు మద్యం విక్రయం...
## ఎక్సైజ్ శాఖ ఎక్కడ?

మొదటి పేజీ తరువాయి

**దేవనకొండ, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండలంలోని పలు గ్రామాల్లో బెల్టు మద్యం విక్రయాలపై స్థానికంగా చర్చలు కొనసాగుతున్నాయి. చిన్నచిన్న కిరాణా దుకాణాలు, రోడ్డు పక్క బంకుల్లో మద్యం సీసాలు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.మద్యం విక్రయాలు సాధారణంగా టెండర్ల ద్వారా లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల ద్వారానే జరగాలి. అయితే కొన్ని గ్రామాల్లో మద్యం సీసాలు సులభంగా అందుబాటులో ఉన్నాయన్న విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మద్యం దుకాణాలు నిర్ణీత సమయం తర్వాత మూసిన తరువాత కూడా కొన్ని చోట్ల మద్యం విక్రయాలు జరుగుతు న్నాయన్న ప్రచారం వినిపిస్తోంది.స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం కొందరు వ్యక్తులు మద్యం సీసాలను తీసుకువచ్చి ఒక్కో సీసాపై ?20 నుంచి ?50 వరకు అధిక ధరకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామాల్లో చిన్న దుకాణాలు, రోడ్డు పక్క బంకులు వంటి చోట్ల ఈ విధమైన విక్రయాలు జరుగుతున్నాయన్న చర్చ ప్రజల్లో వినిపిస్తోంది.గ్రామాల్లో ఈ విధంగా మద్యం సులభంగా లభించడం వల్ల యువత మద్యం వైపు ఆకర్షితులవుతు న్నారని కొందరు గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాల్లో కూడా దీనివల్ల సమస్యలు పెరుగుతున్నాయని మహిళలు పేర్కొంటున్నట్లు సమాచారం.మద్యం విక్రయాలను నియంత్రించడం ఎక్సైజ్ శాఖ ప్రధాన బాధ్యతగా ఉన్నప్పటికీ గ్రామాల్లో వస్తున్న ఈ ఆరోపణలపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా మద్యం దుకాణాల నుంచి సీసాలు బయటకు వెళ్లే విధానం, గ్రామాల్లో జరుగుతున్న విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు .గ్రామాల్లో బెల్టు మద్యం విక్రయాలపై వస్తున్న ఈ ఆరోపణల నేపథ్యంలో సంబంధిత




శాఖలు దృష్టి సారించి నిజానిజాలు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ విక్రయాలను అరికట్టాలని పలువురు సూచిస్తున్నారు.ఈ అంశంపై స్ఫూర్తి పత్రిక ప్రతినిధి చరవాణిలో ఎక్సైజ్ సీఐను సంప్రదించగా స్టేషన్‌కు వచ్చి మాట్లాడాలని సూచించినట్లు తెలిపారు.గ్రామాల్లో మద్యం విక్రయాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు స్పందించి పరిస్థితిని సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# వైకల్యాన్ని జయించి లక్ష్యం వైపు అడుగులు





**- పట్టుదలతో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థిని**
**- ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గం అని చాటిన సంగీత**
**- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులు**

**హోళగుంద, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** శారీరక వైకల్యం ఉన్నప్పటికీ అధైర్యపడకుండా ఆత్మవిశ్వాసంతో పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరైన ఒక విద్యార్థిని పట్టుదలతో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలిచింది. మండల పరిధిలోని వందవాగలి గ్రామానికి చెందిన శేషగిరి, లక్ష్మి దంపతుల కుమార్తె సంగీత హెబ్బటం ఈ సందర్భంగా తన ధైర్యసాహసాలను చాటింది.సంగీత హెబ్బటం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం 'ఎ' సెంటర్‌లో ఆమె పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరైంది. శారీరక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువుపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో పరీక్షలకు హాజరవడం విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంటోంది.విద్యార్థిని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత విద్యాశాఖ అధికారులు ఆమెకు పరీక్షలు రాయడానికి తగిన ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రంలో సౌకర్యవంతంగా పరీక్ష రాయగలిగే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఆమెకు సహకరించారు.శారీరక వైకల్యం ఉన్నప్పటికీ లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగుతున్న సంగీత ప్రయాణం ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలుస్తోంది. కష్టాలను అధిగమించి చదువులో ముందుకు సాగాలనే తపన ఉంటే ఏ అడ్డంకీ కూడా విజయానికి అడ్డుకాదని ఆమె ఉదాహరణ చాటి చెబుతోంది.సంగీత వంటి విద్యార్థులు సమాజానికి ధైర్యం, ఆత్మవిశ్వాసం మరియు పట్టుదల యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఆమె భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆకాంక్షించారు.

## పదో తరగతి పరీక్షలకు శ్రీకారం...

# ప్రశాంతంగా మొదటి రోజు

**- మండలంలో మూడు కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**
**- 666 మందిలో 656 మంది హాజరు**
**- 10 మంది విద్యార్థులు గైర్హాజరు**



**హోళగుంద, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** మండల పరిధిలో పదో తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల తొలి రోజు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్షలకు సిద్ధమయ్యారు.పరీక్షా నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకోవడంతో పాటు పరీక్షా హాళ్లలో క్రమబద్ధంగా కూర్చుని పరీక్షలు రాశారు. పరీక్షల నేపథ్యంలో కేంద్రాల వద్ద తల్లిదండ్రుల రద్దీ కనిపించింది.మండల కేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాలలో సోమవారం ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు, కన్నడ, ఉర్దూ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 666 మంది విద్యార్థులకు గాను 656 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేసి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు కేంద్రాల వద్దకు రాకుండా పర్యవేక్షణ కొనసాగించారు.విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, కూర్చునే ఏర్పాట్లు వంటి సదుపాయాలను కల్పించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా పరీక్షా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు వెల్లడించారు.మొదటి రోజు పరీక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగాయని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

## వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో

# దేవరగట్టు అభివృద్ధికి శ్రీకారం

**- భక్తుల సౌకర్యార్థం కోటి రూపాయల సీసీ రోడ్డు పనులు ప్రారంభం**
**- దేవరగట్టు ఆలయ మార్గంలో మౌలిక వసతుల మెరుగుదల**
**- అభివృద్ధి చర్యలపై భక్తులు, ప్రజల హర్షం**



**హోళగుంద, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భక్తుల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా ఈ పనులు చేపట్టినట్లు స్థానిక నాయకులు తెలిపారు.దేవరగట్టు ఆలయానికి వచ్చే మార్గంలో సుమారు రూ.1 కోటి వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల భక్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ముఖ్యంగా పండుగలు, ప్రత్యేక పూజల సమయంలో పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో రహదారి సౌకర్యం మెరుగుపడడం వల్ల భక్తులకు ప్రయాణం సులభతరం అవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా టిడిపి జిల్లా సెక్రటరీ మల్లికార్జున, దేవరగట్టు ఆలయ చైర్మన్ వీరనాగప్ప మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దేవరగట్టు ఆలయ మార్గంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయడం భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.దేవరగట్టు శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి ఆలయం ప్రాంతీయంగా విశేషమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో రహదారి సౌకర్యం మెరుగుపడటం వల్ల భక్తుల రాకపోకలు సులభతరం అవుతాయని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ వైస్ చైర్మన్ లౌక్య నాయక్, కమిటీ సభ్యులు శంకర్ నాయక్, విటల్ నాయక్, రంగస్వామి, పీర్ సాబ్, కొత్తపేట శీను, వెంకటేష్, నీరుగంటి మల్లయ్యతో పాటు నెరనికి, నెరనికి తండా, కొత్తపేట గ్రామాలకు చెందిన గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం' కార్యక్రమంతో రైతులకు అవగాహన

**- ఇంటింటికీ చేరి పీఎం కిసాన్ నిధులపై వివరాలు**
**- రైతులకు కరపత్రాల పంపిణీ**
**- ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం**





**దేవనకొండ, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం మండలంలో నిర్వహించారు. దేవనకొండ మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్' పథకం కింద రైతుల ఖాతాల్లో చివరి విడత నిధులు జమ చేసిన నేపథ్యంలో రైతులకు సమాచారం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు, స్థానిక నాయకులు కలిసి దేవనకొండ పట్టణంలో ఇంటింటికీ వెళ్లి రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ అయ్యాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు. రైతులకు పథకం వివరాలు తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సక్రమంగా పొందేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని అధికారులు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, వ్యవసాయానికి సంబంధించిన సేవల గురించి వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగుడు, దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, రామారావు నాయుడు, ఆకుల వీరేష్, మాల బండ్లయ్య, కాకర్ల శాంత కుమార్, కొత్తపేట గోవింద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బుసల లక్ష్మన్న, రాముడు, వ్యవసాయ శాఖ అధికారులు ఏఈఓ మల్లికార్జున, విఏఓలు కళావతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

- వీరశైవ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం
- బసవ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపనకు నిర్ణయం
- కార్యక్రమానికి గ్రామస్తులకు ఆహ్వానం



**హోళగుంద, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** మండల కేంద్రంలో వీరశైవుల ఆరాధ్య దైవం, విశ్వగురు జగద్జ్యోతి బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని వీరశైవ సంఘం నాయకులు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వీరశైవ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే బసవ జయంతి సందర్భంగా ఈ ఏడాది ఏప్రిల్ 20న బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. హోళగుందలోని శ్రీ సిద్దేశ్వర స్వామి తేరు బజారు ప్రాంతంలో విగ్రహ ప్రతిష్టాపన చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.బసవేశ్వర స్వామి సమానత్వం, సామాజిక న్యాయం మరియు భక్తి మార్గాన్ని ప్రజలకు బోధించిన మహనీయుడని వారు పేర్కొన్నారు. సమాజంలో సత్యం, ధర్మం, నైతిక విలువలను స్థాపించడంలో బసవేశ్వర స్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించి నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. బసవ జయంతి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు, భక్తులు సహకరించాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం నాయకులు హెచ్. శివశంకర్ గౌడ, గవి సిద్దప్ప, ఉపాధ్యాయులు దొడ్డబసప్ప, బసవరాజు గౌడ, సొల్లిగి తిప్పన్న, వీరభద్రతో పాటు గ్రామస్తులు కురువ గాదిలింగ, వడ్డే ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా హోం గార్డులకు బియ్యం ప్యాకెట్లు

- కర్నూలు సబ్ డివిజన్‌లో 100 మంది హోం గార్డులకు పంపిణీ
- సేవా కార్యక్రమంలో భాగంగా దాతలకు సత్కారం
- ఐక్యత, సోదరభావానికి పండుగలు ప్రతీక అన్న డీఎస్పీ





**కర్నూలు, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని కర్నూలు సబ్ డివిజన్ పరిధిలోని హోం గార్డులకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సోమవారం కర్నూలు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 100 మంది హోం గార్డులకు బియ్యం ప్యాకెట్లు అందజేశారు.కోడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ తబ్రేజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని హోం గార్డులకు బియ్యం ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సమాజ సేవలో భాగస్వాములైన మహేశ్వర్ రెడ్డి, ఈదుల దేవర బండ సుభాన్, క్వాలిటీ టైల్స్ రఫీ, మదీనా స్వీట్స్ రహమతుల్లాలను డీఎస్పీ శాలువాలతో సత్కరించి వారి సేవా భావాన్ని అభినందించారు.అనంతరం మౌలానా సలామ్ ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించి అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ విధి నిర్వహణలో నిమగ్నమై ప్రజల రక్షణ కోసం కష్టపడుతున్న హోం గార్డులను అభినందించారు. పోలీసు శాఖ హిందూ--ముస్లింల ఐక్యతకు, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయని, కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా జీవించి శాంతియుత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పండుగలను ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పోలీసుల నివాళి

- జిల్లా పోలీసు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు
- ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆయన త్యాగం చిరస్మరణీయం
- సేవా భావానికి ఆయన జీవితం ప్రేరణ అని పోలీసులు





**కర్నూలు, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీసులు నివాళులు అర్పించారు.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ పాల్గొని పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు, ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఆయన పట్టుదల, త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.దేశ చరిత్రలో పొట్టి శ్రీరాములకు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన జీవితం సమాజ సేవకు అంకితభావంతో పనిచేయడానికి అందరికీ ప్రేరణనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జావేద్, ఆర్ఎస్ఐలు, ఏఆర్, డీసీఆర్బీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

- జిల్లా వ్యాప్తంగా పరీక్షల కోసం భద్రతా చర్యలు
- కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసు అధికారులు
- 144 సెక్షన్ అమలు, ప్రశ్నపత్రాల రవాణాకు ప్రత్యేక భద్రత






**కర్నూలు, మార్చి 17 (స్ఫూర్తి పత్రిక):** జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాలను డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పరిశీలించారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, సిబ్బంది పరీక్షా నిబంధనలు పాటించేలా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అదేవిధంగా ప్రశ్నపత్రాల రవాణా సమయంలో భద్రత కోసం ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉండడంతో గుంపులు గుంపులుగా ఎవరూ చేరకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఇది జ్యుడీషియల్ యారగన్సీ కాదా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు-- పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా -- ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు--రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి.ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు--రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.వాస్తవానికి, ఫిరాయింపులకు పాల్పడిన వారిపై స్పీకర్లు ఫలానా గడువులోపే చర్య తీసుకోవాలని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లేదు. అలా చట్టంలో గడువు విధించకపోతే సదరు చట్టం చేసిన లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు... ఇప్పుడు తెలంగాణ స్పీకర్‌కు తనకు తానుగా గడువు విధించింది. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం. చట్టం చేసిన లక్ష్యం నెరవేరాలంటే గడువు ఉండాలి. ఆ మేరకు పార్లమెంటుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించి ఉండాల్సింది. అలా కాకుండా ఒక్కో కేసు విషయంలో ఒక్కోలా తీర్పులు ఇస్తూ పోతుండటం వల్ల న్యాయ వ్యవస్థపై గౌరవం తగ్గుతుంది. రాజ్యాంగం ప్రకారం చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రక్షణ ఉంటుంది. అయినప్పటికీ... చర్య తీసుకుంటారా? జైలుకు వెళ్లడానికి సిద్ధపడతారా? అని న్యాయస్థానం హూంకరించింది. ఇదొక రకంగా పరిధిని అతిక్రమించడమే. నిజంగా ఆ పరిస్థితే వస్తే తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను జైలుకు పంపగలరా? అదే జరిగితే సదరు ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపై శాసనసభ కూడా చర్యలకు ఉపక్రమిస్తే పరిస్థితి ఏమిటి? అందుకే రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు తమ పరిధులకు లోబడి హుందాగా వ్యవహరించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. ఎవరికి వారు తామే గొప్ప అనుకుంటే రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడదా? నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ప్రతిష్టంభనే ఏర్పడింది.రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖ ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతల అభిమతం అదే. అయితే, ఇటీవలి కాలంలో కేసుల విచారణ సందర్భంగా న్యాయ వ్యవస్థలోని కొందరు తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. చివరకు అవేమీ తీర్పులో భాగంగా ఉండవు. అయితే.. అలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు వెలువడినప్పుడు అవన్నీ న్యాయస్థానాల తీర్పులు, ఆదేశాలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. కోర్టు ధిక్కార కేసులలో కూడా అరుదైన సందర్భాలలో మాత్రమే సంబంధిత అధికారులను పిలిపించాలి కానీ, చీటికీ మాటికీ కాదని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ, ఆచరణలో మరోలా జరుగుతోంది. మిగతా వ్యవస్థలతో పోల్చితే సామాన్య ప్రజలు ఇప్పటికీ న్యాయస్థానాల మీదనే నమ్మకం ఎక్కువ పెట్టుకుంటున్నారు. అయితే, కొంతమంది న్యాయమూర్తులు కేసు మెరిట్స్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ఇప్పుడొక సమస్యగా మారుతోంది. దీనివల్ల న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో ప్రజల మన్ననలను పొందుతుండగా, మరికొన్ని సందర్భాలలో ఆత్మరక్షణలో పడుతోంది. ఇప్పుడు మళ్లీ గడువు విషయానికి వద్దాం! ఏ విషయంలో అయినా గడువు అనేది అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. 'గవర్నర్‌కు గడువు విధిస్తూ చట్టం చేయండి లేదా రాజ్యాంగాన్ని సవరించండి' అని పార్లమెంటును సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని కోరితే ప్రజలు కూడా హర్షిస్తారు కదా? పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా ఫలానా గడువులోగా చర్యలు తీసుకునేలా చట్టాన్ని సవరించాలని సూచిస్తే ఎవరు మాత్రం అభ్యంతరం చెబుతారు? ఇలాంటి విషయాలలో తమకు అధికారం లేదని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడితే చేయగలిగిందేమీ లేదు. అలా అయితే కేసుల విచారణ సందర్భంగా చట్టం, రాజ్యాంగం సమ్మతించని వ్యాఖ్యలు, అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారు? అన్న ప్రశ్న వస్తోంది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అంటారు. మిగతా వ్యవస్థల వద్ద న్యాయం జరగనప్పుడు ప్రజలు అంతిమంగా న్యాయ వ్యవస్థ తలుపునే తడతారు కదా! అధికారం ఉన్నా లేకపోయినా న్యాయ వ్యవస్థకు బాధ్యత ఉండకపోతుందా? ఫలానా సమస్యను అధిగమించడానికి చట్టాన్ని చేయవచ్చునని గతంలో కొన్ని సందర్భాలలో సూచించారు కదా? రాజకీయ పార్టీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఓట్ల కొనుగోలు కోసం తాయిలాల కింద పంచిపెడుతున్న విషయంలో కూడా ఈ దేశ ప్రజలు న్యాయ వ్యవస్థపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గడువు ఉన్నప్పుడే ఎవరైనా బాధ్యతగా వ్యవహరిస్తారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా రాజకీయ అవసరాలకోసం సవరించిన ఈ దేశంలో గవర్నర్లయినా, స్పీకర్లయినా వారందరికీ గడువు విధిస్తూ సవరణ చేయలేమా? ఈ గడువు అనేది లేకపోతే వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది. న్యాయ వ్యవస్థకు కూడా ఇదే మాట వర్తిస్తుంది.న్యాయ స్థానాలలో కేసుల పరిష్కారం విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. ఇందులో కొన్నింటి విషయంలో సహేతుక కారణాలు ఉండగా, చాలా సందర్భాలలో చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని నేరస్థులు చట్టంతో, న్యాయస్థానాలతో చెలగాటం ఆడుతున్నారు. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదుగానీ ఒక్క అమాయకుడు శిక్షకు గురి కాకూడదన్న సూక్తి వినడానికి బాగానే ఉంటుంది. ఆచరణలోనే ఇది నవ్వులపాలవుతోంది. సాదాసీదా నేరస్థుల విషయంలో జాప్యం జరిగినా ఫర్వాలేదుగానీ రాజకీయాలలోకి వచ్చిన నిందితులు, నేరస్థుల విషయంలో అంతులేని జాప్యం జరిగితే సమాజం నష్టపోతుంది. కేసుల పరిష్కారంలో ఏళ్లూ పూళ్లూ పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు? బహుశా ఈ కారణంగానే కాబోలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చారు. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు గడువు ఉండాలనే కదా ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చింది! అయితే, దురదృష్టవశాత్తు ఈ ఆదేశాలు ఏవీ అమలు కావడం లేదు. చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించలేదా? కాలానుగుణంగా ఎన్నో చట్టాలను సవరించుకున్నాం. కొత్త చట్టాలను చేసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి కావాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన వారి ఆదేశాలకే దిక్కు లేకపోతే ఎలా? ఈ కారణంగా న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినదా? తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు ప్రజల్లో కలిగే ఆగ్రహావేశాలను చల్లార్చడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సత్వరమే శిక్షలు పడేలా చేస్తున్నారు కదా? ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులలో కూడా శీఘ్ర పరిష్కారం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎందుకు ఏర్పాటు చేయకూడదు? ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విషయమే తీసుకుందాం. ఆయన దాదాపు పదమూడేళ్లుగా బెయిల్ మీదే ఉన్నారు. మధ్యలో ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిందని భావించడం వల్లనే గత ఎన్నికల్లో ఆయనను ప్రజలు పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఆయనపై నమోదైన అవినీతి కేసులలో కనీసం విచారణ కూడా ప్రారంభం కాలేదు. గడువు లేకపోవడం వల్లనే కదా ఇలా జరుగుతోంది. విచారణ పూర్తి చేసి ఆయన నిర్దోషి అని తేల్చితే ఎవరికీ అభ్యంతరం ఉండదు కదా! పుష్కర కాలం దాటినా జగన్‌రెడ్డి ఆర్థిక నేరస్థుడో కాడో తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉండటం ఏమిటి? ఆయన దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్లకు కూడా అతీగతీ లేదు. ఫలితంగా జగన్ వంటి వారు చట్టంతో చెలగాటమాడుతున్నారు.ఎట్టకేలకు ఆరేళ్ల తర్వాత జగన్‌రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న హైడ్రామా విషయం తర్వాత చర్చించుకుందాం! కోర్టు అనుమతితో విదేశాలకు వెళ్లిన జగన్‌రెడ్డి కోర్టుకు తెలిపిన ఫోన్ నంబర్లలో అందుబాటులో లేరని సీబీఐ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. దీనిపై ఆయనను ఈ నెల 20న కోర్టుకు హాజరు కావలసిందిగా సీబీఐ కోర్టు ఆదేశించింది. విధిలేని పరిస్థితిలో ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టులో జరిగింది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహణ

**- ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర సాధనకు మార్గం**

**- దేవనకొండలో చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళి**

**- తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు**

**దేవనకొండ, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని దేవనకొండలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని తెలిపారు.మార్చి 16, 1901న మద్రాస్‌లో మహాలక్ష్మమ్మ, గురువయ్య దంపతులకు పొట్టి శ్రీరాములు జన్మించారు. కుటుంబ పరిస్థితుల మధ్య పెరిగిన ఆయన విద్యాభ్యాసం పూర్తి చేసి బొంబాయిలో శానిటరీ ఇంజినీరింగ్ డిప్లొమా చేశారు. అనంతరం రైల్వే శాఖలో ఉద్యోగం చేశారు.తల్లి, భార్య మరణంతో జీవితంలో తీవ్ర మార్పు వచ్చి ఉద్యోగాన్ని వదిలి మహాత్మా గాంధీ ప్రభావంతో సబర్మతి ఆశ్రమంలో చేరారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించారు. ఖాదీ ప్రచారం, మద్యపాన నిషేధం, హరిజన సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించేందుకు పోరాడిన ఆయన సమానత్వాన్ని ప్రచారం చేస్తూ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భోజనం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్యం అనంతరం తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారు.ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 1952 అక్టోబర్ 10న మద్రాస్‌లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 58 రోజుల దీక్ష అనంతరం డిసెంబర్ 16, 1952న ప్రాణత్యాగం చేశారు. ఆయన త్యాగంతో తెలుగు ప్రాంతాల్లో ఆందోళనలు చెలరేగి చివరకు 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప, రంగన్న, మాజీ సర్పంచ్, మాజీ సైనికుడు బి. రామాంజినేయులు, సి. మల్లికార్జున, బి. రంగన్న, పి. షేకన్న, రామాంజినేయులు, బిలాలి తదితరులు పాల్గొన్నారు.




# పండుగల ముందు మాంసం


# విక్రయాలపై నిఘా అవసరం

**- ఉగాది, రంజాన్ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై ఆందోళన**

**- అపరిశుభ్ర ప్రదేశాల్లో మేక, పొట్టేలు మాంసం విక్రయాలపై చర్చ**

**- పశువైద్యుల తనిఖీలు, పరిశుభ్రత నిబంధనలు తప్పనిసరి**




**దేవనకొండ, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** ఉగాది మరియు రంజాన్ పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో దేవనకొండ మండలంలో మేక, పొట్టేలు మాంసం విక్రయాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పండుగల సమయంలో మాంసం వినియోగం పెరగడం సహజమే అయినప్పటికీ పరిశుభ్రత నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరగాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో మురికి కాలువల పక్కనే చిన్నచిన్న బంకులు ఏర్పాటు చేసి మాంసం విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికంగా చర్చ వినిపిస్తోంది. ఇలాంటి ప్రదేశాల్లో పరిశుభ్రత లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా జంతువులను వధించే ముందు పశువైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు జరగాలి. జంతువు ఆరోగ్యంగా ఉందని నిర్ధారించిన తర్వాత మాత్రమే మాంసాన్ని విక్రయించాలి. కానీ ప్రతి చోట ఈ విధానం కచ్చితంగా పాటించబడుతోందా అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.మాంసం విక్రయించే ప్రదేశాలు కూడా పరిశుభ్రంగా ఉండాలి. మాంసాన్ని నేలపై లేదా అపరిశుభ్ర ప్రదేశాల్లో ఉంచకూడదు. మాంసం కట్ చేసే పరికరాలు శుభ్రంగా ఉండాలి. విక్రయించే వ్యక్తులు కూడా పరిశుభ్రత పాటించాలి. ఈ నిబంధనలు పాటించకపోతే ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.కొన్ని సందర్భాల్లో అనారోగ్యంతో ఉన్న జంతువులు లేదా చనిపోయిన జంతువుల మాంసం కూడా విక్రయించబడుతుందన్న ప్రచారం వివిధ ప్రాంతాల్లో అప్పుడప్పుడు వినిపిస్తూ ఉంటుంది. అలాగే కొన్నిచోట్ల మేక మాంసం పేరుతో ఇతర మాంసం విక్రయాలు జరిగే అవకాశాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ విషయాలు నిజమా కాదా అన్నది సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహిస్తేనే స్పష్టత వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.పశు వైద్య శాఖ నిబంధనల ప్రకారం మాంసం విక్రయించే ముం దు జంతువు ఆరోగ్యంగా ఉందో లేదో పరీక్షించి సర్టిఫికెట్ ఇవ్వాలి. అనుమతి లేని ప్రదేశాల్లో జంతువులను వధిం చడం చట్ట విరుద్ధం. అలాగే మాంసం విక్రయించే ప్రదేశాల్లో పరిశుభ్రత, తాగునీరు, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలు తప్పనిసరిగా ఉండాలి .పండుగల సమయంలో మాంసం కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో కొందరు వ్యాపారులు త్వరితగతిన విక్రయాలు జరిపే ప్రయత్నం చేస్తారని ప్రజలు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిబంధనలు కచ్చితంగా అమలు చేయకపోతే ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు సూచిస్తు న్నారు.ఈ నేపథ్యంలో పశువైద్య శాఖ, పంచాయతీ అధికారులు మరియు సంబంధిత విభాగాలు కలిసి మండలం లోని మాంసం విక్రయ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా మాంసం విక్రయించే ప్రదేశాల పరిశుభ్రత, జంతువుల ఆరోగ్య పరీక్షలు, అనుమ తులు వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలి ంచాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పండుగల సమయంలో ప్రజలకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవడం సంబంధిత శాఖల బాధ్యతగా ఉందని ప్రజలు పేర్కొంటు న్నారు. ఉగాది మరియు రంజాన్ పండుగలను దృష్టిలో ఉంచుకుని మాంసం విక్రయాలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా ఫిర్యాదులకు చట్టపరంగా

# న్యాయం చేస్తాం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 102 వినతులు స్వీకరణ**

**- బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎస్పీ**

**- త్వరితగతిన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం**

**కర్నూలు, మార్చి 16 (స్ఫూర్తి పత్రిక):** జిల్లా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమానికి మొత్తం 102 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.ఫిర్యాదుల్లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేసిన ఘటన, భూమి ఆక్రమణ వివాదాలు, ప్లాట్ రిజిస్ట్రేషన్ సమస్యలు, ఫైనాన్స్ సంస్థల మోసాలు, ఇల్లు నిర్మాణం పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులు వంటి పలు అంశాలు ఉన్నాయి.కర్నూలు శ్రీరామ్ నగర్‌కు చెందిన నాగమణి అనే మహిళ తన కుమారునికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.5 లక్షలు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది.గోవర్ధనగిరి మండలానికి చెందిన మద్దిలేటి 10 సంవత్సరాలుగా సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిలో నాటిన మొక్కలను కొందరు తొలగించారని ఫిర్యాదు చేశారు. విఠల్ నగర్‌కు చెందిన మహమ్మద్ గౌస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు తీసుకున్నారని వినతి ఇచ్చారు.గొందిపర్ల గ్రామానికి చెందిన సునీల్ కుమార్ ఫైనాన్స్ సంస్థకు ఈఎంఐలు చెల్లించినప్పటికీ మోసపూరితంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రుక్మిణి నగర్‌కు చెందిన సరస్వతి ఇల్లు నిర్మాణం పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేశారని పేర్కొన్నారు.దేవమడ గ్రామానికి చెందిన పెద్ద ఎల్లనాయుడు కారు కొనుగోలు విషయంలో మోసం జరిగిందని ఫిర్యాదు చేశారు. కారు అమ్మిన వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయకుండా జీపీఎస్ ద్వారా వాహనాన్ని తిరిగి తీసుకెళ్లారని తెలిపారు.అలాగే మామిదలపాడు గ్రామానికి సంబంధించిన భూమి వివాదంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కొందరు ఆక్రమణకు పాల్పడుతున్నారని మరో ఫిర్యాదు అందింది.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, శ్రీనివాస నాయక్ తదితరులు పాల్గొన్నారు.





SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com